# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.02.11-2024.

**<u>తస్మాత్ జాగ్రత్త... తాగి వాహనాలు నడిపితే భారీగా జరిమానాలు.</u>**

**నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్.**

**నెల రోజుల వ్యవధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 249 మందికి జరిమానా విధించిన న్యాయమూర్తులు.**

శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సాంకేతికతను ఆధారంగా చేసుకుని ట్రాఫిక్ రద్దీ నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో మద్యం మత్తులో మరియు నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం వలన అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుతున్నాయని, ఈ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. వారి అదేశాల మేరకు నగరంలో ప్రతిరోజూ వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై ట్రాఫిక్ పోలీస్ వారు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది.

*ఈ నేపథ్యంలో ది.02-10-2024వ తేది నుండి ది.02-11-2024వ తేది వరకు నెల రోజుల వ్యవధిలో నగరంలోని అన్ని ముఖ్య ప్రదేశాలలో ప్రతి రోజు రాత్రి సమయాలలో ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ & డ్రైవ్ తనిఖీలను నిర్వహించి 249 మంది మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను అదుపులోనికి తీసుకుని వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. వారిని సంబంధిత న్యాయస్థానం లలో ప్రవేశపెట్టగా సంబంధిత న్యాయస్థాన గౌరవ న్యాయమూర్తులు శ్రీ ఆర్.వి.శర్మ గారు, శ్రీ లెనిన్ బాబు గార్లు 249 మందిలో 40 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున మిగిలిన 209 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది.

- ఎక్కువ ప్రమాదాలు మద్యం సేవించి వాహనం నడపడం వలన జరుగుతున్నాయి. ఒక ప్రమాదం వలన ఎన్నో కుటుంబాలు చిన్నా బిన్నం అవుతున్నాయి.

- ఒక వ్యక్తి మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదం చేయడం వలన తనతోపాటు ఎదుటి వ్యక్తి మరియు అతని కుటుంబం ఇబ్బందులు పడటం జరుగుతుంది.

- **మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడి జైలుకు వెళితే:**

విద్యార్థులు వారికి ఉద్యోగ అవకాశాలు మరియు ఫారెన్ పాస్ పోర్ట్ వంటి విషయాలలో ఇబ్బందులు ఎదురుకోవాల్సి వుంటుంది మరియు ఉద్యోగస్తులు వారి ఉద్యోగాల నుండి తొలగించే ప్రమాదం వుంది.

- కోర్ట్ వారు కుడా మద్యం సేవించి వాహనములు నడపడాన్ని త్రీవ్రంగా పరిగణిస్తున్నారు.

· మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పలుమార్లు పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్స్ లను కూడా రద్దు చేయడం జరుగుతుంది.

ప్రజలు, వాహన చోదకులు భారత ప్రభుత్వం యొక్క నూతన మోటార్ వెహికల్ నియమావళిని అనుసరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు విధిగా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలనీ, కారులో ప్రయాణిస్తున్న వారు సీట్ బెల్ట్ ను, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మోటార్ వెహికల్ నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.

ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర **ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు** తెలియజేయటం జరిగింది.

* * *